కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- చేనేత జాతీయ దినోత్సవంలో కలెక్టర్ రంజిత్ బాషా, ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

చేనేత సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయ నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జాతీయ దినోత్సవ పురస్కరించుకొని పట్టణంలో సోమప్ప సర్కిల్లో పద్మశ్రీ, చేనేత పితామహుడు మాచని సోమప్ప విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుర్ని కళ్యాణ మండపంలో సభ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి చేనేత జాతీయ సంపదగా కొనసాగుతోందని, చేనేత అద్భుతమైన కళ అని, చేనేత కళాకారులు అందమైన డిజైన్లతో, రంగు రంగుల వస్త్రాలను సృష్టించి తరతరాలుగా అందిస్తున్నారని ప్రశంసించారు. దీని వెనుక కష్టం ఎంతో ఉందని, అయినా కూడా ఈ వృత్తిలో కొనసాగడం అభినందనీయమన్నారు. టెక్స్‌టైల్ పార్కుకు కొరకు గుర్తించిన 77 ఎకరాల్లో ప్రత్యేకంగా చేనేత సంక్షేమం కోసం 22 ఎకరాలను కేటాయించి, డిపిఆర్ సిద్ధం చేశారన్నారు. ఇందులో రూ.6 కోట్లతో ఎపిఐఐసి ఆధ్వర్యంలో రోడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. టిడ్కో గృహాల వద్ద ఒక ఎకరాలో వీవర్ శాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. చేనేత కార్మికులు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడితేనే చాలా సౌకర్యాలు, లబ్ధి చేకూరనున్నందున సంఘాలుగా ఏర్పడాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 2,457 మంది చేనేత కుటుంబాలకు ఉచితంగా నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్న కుటుంబాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ఇస్తామన్నారు. జిల్లాలో ఉన్న 3611 చేనేత కార్మికులకు ప్రతి నెల రూ.4 వేల పింఛన్ ఇస్తున్నామన్నారు. సిడిపి పథకం కింద 484 మందికి రూ.78.24 లక్షల విలువగల మగ్గం పరికరాలు పంపిణీ చేశామన్నారు. ముద్ర పథకం కింద 166 మందికి ఒకొకరికి రూ.50 వేల చొప్పున రూ.83 లక్షలు మంజూరు చేశామన్నారు. చేనేత వస్త్రాల పై విధిస్తున్న 5 శాతం జిఎస్‌సి కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 161 మందికి 2025 సంవత్సరానికి రూ.18.08 లక్షలు మంజూరు చేశామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం రాయితీ ఇస్తామన్నారు. ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ చేనేతకు పూర్వవైభవం తెచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తోందన్నారు.. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని దేశ చరిత్రలో చేనేతపురిగా నిలిపిన మహానుభావుడు పద్మశ్రీ మాచాని సోమప్ప అన్నారు. ఈ ప్రాంతంలోని చేనేత మగ్గాలు, చేనేత వర్గానికి, చేనేత కళాకారులకు ఒక సొసైటీని ఏర్పాటుచేసి, సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేశారన్నారు. పోగు పోగుని దగ్గరకు చేసి ఒక అగ్గిపెట్టెలో చీరని ఇమిడ్చే విధంగా నేసే సామర్థ్యం ఉన్న మీరు చేనేత కార్మికులు కాదు చేనేత కళాకారులని ఎన్నోసార్లు చెప్పానన్నారు. చీర ఎమ్మిగ నూరులో నేసి గద్వాల పేర్లేసుకుంటారన్నారు. ఈ పరిస్థితిని మార్చి పూర్వ వైభవం తీసుకొని వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 77 ఎకరాలు టెక్స్‌టైల్ పార్కు కొరకు కేటాయిస్తే, అందులో 22 ఎకరాలు కేవలం చేనేత మగ్గాల కోసం కేటాయింమన్నారు. ఎమ్మిగనూరులో మగ్గం వేసే 1800 మంది చేనేత కళాకారులు కుటుంబాలకు కార్డులు ఇచ్చామన్నారు. రాబోయే రోజుల్లో మన సొసైటీల ద్వారా టెక్స్‌టైల్ పార్కులో 22 ఎకరాలలో రూ.100 కోట్ల పైలట్ ప్రాజెక్టు మొదలు పెట్టబోతున్నామన్నారు. రూ.50 వేల చెక్కులను కలెక్టర్ అందజేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క కుటుంబానికి రూ.1.5 లక్షల ఆర్థిక సహాయం అందించనుందన్నారు. కార్యక్రమం లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగ నూరు డిఎస్‌పి భార్గవి, ఎల్‌డిఎం రామచంద్రరావు, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజరావు, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఎమ్మిగనూరు చేనేత సొసైటీ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే బీవీ

చేనేత కార్మికులను ఆదుకోవాలి

- కలెక్టరేట్ ఎదుట చేనేత కార్మిక సంఘాల నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను చేనేత సంఘం నాయకులు గడిగ ప్రసాద్, జెఎన్.శేషయ్య, నక్కల మిట్ట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం నిరసన తెలిపారు. చేనేత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెఎన్.శేషయ్య చేనేత సంఘం నాయకులు గడిగ ప్రసాదు నక్కల మిట్ట శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదు కునేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేనేత వృత్తి చేస్తున్న కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సంక్షేమానికి తగు చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. టెక్స్‌టైల్స్ పార్కును ఏర్పాటు చేసి ఇక్కడ చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు.

దత్తత ప్రక్రియ పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం పి4 అంశంపై జిల్లా కలెక్టర్ నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, ఎంపిడిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల్లో పి4 కింద పెండింగులో ఉన్న బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను రెండు రోజులలోపు పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా కర్నూలు రూరల్, కోడుమూరు రూరల్, మంత్రాలయం, కర్నూలు అర్బన్, పాణ్యం, ఓర్వకల్లు, పత్తికొండ, కృష్ణగిరి, మద్దికేర, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల్లో ఎక్కువ పెండింగులో ఉన్నాయన్నారు. ఆయా నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులు, ఎంపిడిఒలతో మాట్లాడారు. ప్రత్యేకశ్రద్ధ తీసుకొని, బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. 74 వేల కుటుంబాల సర్వే పూర్తి అయిందని, ఇంకా 41 వేల కుటుంబాల సర్వే పెండింగులో ఉందన్నారు.. మిగతా మండలాలలో 80 శాతం సర్వే పూర్తిచేస్తే ఆదోని అర్బన్, ఆదోని రూరల్, కర్నూలు అర్బన్, కర్నూలు రూరల్, ఆస్పరి, ఆలూరు, కౌతాళం మండలాల్లో 50 శాతం కంటే తక్కువ సర్వే చేశారన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఎన్‌హెచ్ సర్వీసు రోడ్లు

- లైట్లు వేయరు..గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేయరు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా కేంద్రం మీదుగా వెళ్లే జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు టాక్సుల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, టోల్గేట్ పేరుతో రోడ్డు కాంట్రాక్టర్ రూ.వేలకోట్లు వసూలు చేసుకుంటూ సర్వీస్ రోడ్లపై లైట్లు.. గుంతలు పడ్డ రోడ్లు కూడా మరమ్మతులు చేయరు. ఎన్‌హెచ్ సమీప కాలనీల ప్రతినిధులు న్యాయవాది వి.రహంతుల్లా, జి.నారాయణ, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎండి.షాహుద్దీన్ ప్రశ్నించారు. హైవే రోడ్డు సమీప కాలనీల ప్రతినిధులతో కలిసి పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బందం చౌరస్తా నుండి ఆటోనగర్ మీదుగా జాతీయ రహదారిపై పర్య టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడూ వాహనాలు తిరుగుతూ రద్దీగా ఉండే బళ్లారి చౌరస్తా ఆటోనగర్ మీదుగా ఎన్‌హెచ్ సర్వీస్ రోడ్ల లైట్లు వెలగక, వర్షంలో గుంతలు కనిపించక అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధన ప్రకారం రోడ్ల నిర్వహణ లేనందు వల్ల అనేకమంది ప్రమాదంలో మరణించారని తెలిపారు. రోడ్లపై, డీజిలు పై ట్యాక్స్ లు, టోల్ గేట్స్ రుసుముల పేరుతో వేలకోట్లు వసూలు చేసుకుంటూ నిబంధనల ప్రకారం సర్వీస్ రోడ్లు కూడా నిర్వ హించడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి లైట్లు వేయకుండా, రోడ్డు మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే రోడ్డు కాంట్రాక్టర్ పై చర్య తీసుకుని వెంటనే సర్వీస్ రోడ్లను మరమ్మతులు చేసి లైట్లు వెలిగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యునూస్, చిత్తారి వెంకట వర్మ, జె.నాగయ్య, ఎస్.అన్వర్‌బాష, కె.శ్రీనివాసులు, పురుషోత్తంరెడ్డి, వెంకటయ్య, సురేంద్ర పాల్గొన్నారు.

దెబ్బతిన్న సర్వీసు రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి

- జయంతి సభలో జి.రామకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ జయంతి కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో అంజి అధ్యక్షతన నిర్వహించారు. జి రామకృష్ణ మాట్లాడుతూ స్వామినాథన్ 1925 ఆగస్టు 7న జన్మించాడని తెలిపారు. స్వామినాథన్ పరిపూర్ణమైన జీవితాన్ని గడిపాడని, స్వామినాథన్ నిరంతరం వ్యవసాయ సమస్యలపై అధ్యయనం చేశారన్నారు. ఆయనకు పద్మశ్రీ పద్మ భూషణ్ పద్మ విభూషణ్ అవార్డులు ప్రభుత్వాలు ఇచ్చాయని, రాజ్యసభ సభ్యునిగా పనిచేశారనితెలిపారు. ప్రధానంగా కనీస మద్దతు ధర చట్టం కోసం రైతాంగాన్ని కదిలించడానికి స్వామినాథన్ ఇచ్చిన నివేదికలు ఎంతో తోడ్పడ్డాయన్నారు. పాలకులు ఎన్నికల సమయంలో మద్దతు ధర చట్టాన్ని అమలు చేస్తామని మాట ఇచ్చి మాట తప్పారని, ఇది ప్రజలకు ద్రోహం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నియమించిన కమిటీకి నాయకత్వం వహించిన స్వామినాథ దేశమంతా తిరిగి ఆత్మహత్యలకు కారణం ఏమిటి అని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాడన్నారు. కానీ ప్రభుత్వాలు వాటిని బుట్ట దాతలు చేశాయని తెలిపారు. ప్రాజెక్టుల నిర్మించకపోవడం మద్దతు ధర చట్టాన్ని అమలు చేయకపోవడం ఆత్మహత్యలకు ప్రధాన కారణమన్నారు. భూమి కేంద్రీకరించి ఉండటం పేద రైతులకు పంపిణీ కాకపోవడం మరొక కారణమన్నారు. జీరో హంగర్ అనగా ఆకలి కేకలు లేనటువంటి దేశంగా చూడాలని ఆయన ఆకాంక్ష ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలన్నారు. ప్రజలందరికీ తగినంత ప్రమాణంలో పౌష్టికారం ఉండాలని ఆయన ఆశించారన్నారు. పాలకులు అనుసరించిన విధానాల వల్ల ఇవి ఏవి ప్రజానీకానికి అందలేదని , స్వామినాథన్ సిఫార్సుల అమలు కోసం పోరాడాలని, అప్పుడే డాక్టర్ స్వామినాథన్‌కు నిజమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మద్దిలేటి, శ్రీనివాసరెడ్డి ,హుస్సేన్ ఆలం, కృష్ణ, బడే సాహెబ్, భీమేష్, సుధాకర్, నాగేష్, జయులు, బసాపురం సీతారాముడు ఈశ్వరయ్య మహేష్ డివైఎఫ్ఐ నాయకులు ప్రకాష్ శివ, రైతులు పాల్గొన్నారు.

జయంతి సభలో మాట్లాడుతున్న జి.రామకృష్ణ

పారిశ్రామికవేత్తలు మార్గదర్శకులుకండి : కమిషనర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరంలో పారిశ్రామిక వేత్తలు పేద ప్రజల అభ్యున్నతికి సహకారం అందించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. గురువారం కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఎపిఐఐసి కార్యాలయం వద్ద పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం రూపొందించిన పి4 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుపరిచేందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని కోరారు. అన్ని రంగాల్లో ముందున్న సంపన్నులు పి4 కార్యక్రమంలో మార్గదర్శకులుగా నమోదు చేసుకుని, వెనుకబడిన కుటుంబాలకు చేయూత నివ్వాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, నోడల్ అధికారులు వాజిద్, మన్సూర్, సుహైల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందిస్తున్న జి.పుల్లయ్య

రవీంద్రకు జాతీయ స్థాయి బహుమతులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ఢిల్లీలో జరిగిన స్టీమ్ ఇన్నోవేషన్ లీగ్ 2కె 25 'ఇండియాస్ లార్జెస్ట్ ఎఐ అండ్ రోబోటిక్స్ కాంపిటీషన్ ఫోకస్డ్ అరౌండ్ ఇన్నోవేషన్' పేరుతో నిర్వహించిన ఈపోటీలలో కర్నూలు నగరంలోని రవీంద్ర బాలికల పాఠశాల విద్యార్థినులు హాఫీఫా, సమీరా, లిఖిత లు ఉత్తమ ప్రతిభ కనపరిచి జాతీయస్థాయిలో తృతీయ స్థానాన్ని పొందారు. వీరు డ్యూయల్ పర్పస్ వీల్‌చైర్ స్ట్రెచర్ బెడ్‌ఫర్ హాస్పిటల్స్ అనే నమూనాను తయారుచేసి ఈ విజయాన్ని సాధించారు. ఈ అద్భుత ప్రతిభ కనబరిచిన, విజయాన్ని సొంతం చేసుకున్న ఈ విద్యార్థులను రవీంద్రా విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ జివిఎం.మోహన్‌కుమార్ , అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్, వైస్ చైర్మన్ జి.వంశీధర్ అభినందించారు. వీరు శాస్త్రవేత్తలుగా ఎదగాలని తెలిపారు. ఈ విజయాన్ని సాధించడానికి సహకరించిన ఎటిఎల్ ఇంచార్జ్ వి.రమేష్ రంజిత, అన్ని విధాలా తమకు అండగా నిలిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

9 నుండి సిపిఐ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : సిపిఐ 24వ జిల్లా మహాసభలు ఈనెల 9, 10, 11 తేదీలలో కర్నూలులో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. ఉమ్మడి 13 జిల్లాల్లో సర్వే నిర్వహించగా అందులో కర్నూలు జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉందన్నారు. కర్నూలు జిల్లా ఎడారిగా మారకుండా ఉండే విధంగా సిపిఐ మహాసభలు ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మూడు రోజులు జరుగు జిల్లా మహాసభలలో చర్చించి తీర్మానాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి పోరాటాలు చేయనున్నామని తెలిపారు. ఈనెల 9న 10 వేల మందితో జిల్లా పరిషత్ నుండి ర్యాలీ బయలుదేరి పాత బస్టాండ్ చేరుకొని బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. పున్నమి ఫంక్షన్ హాలులో జరుగు ప్రతినిధుల సభలో రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ నాయకులు ముప్పాల నాగేశ్వరరావు రామచంద్రయ్య, లెనిన్ బాబు ప్రసంగిస్తారని చెప్పారు.

అదనపు పోలింగ్ కేంద్రాలపై అభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద అదనంగా మరో 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలను తెలుపాలని రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనార్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచనలిస్తే పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఓటర్ల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న పాల్గొన్నారు.

ట్రాఫిక్ క్రమబద్దీకరణకు 'నేను ట్రాఫిక్ మిత్ర'

-ట్రాఫిక్ ఫిర్యాదులకు వాట్సాప్ గవర్నెన్స్ సెల్ 7777877722
-ఫోటోలు, వీడియోలు పంపితే జరిమానాలు విధిస్తాం
-ప్రారంభించిన జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌పి విక్రాంత్ పాటిల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లాలో ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీక రించడానికి 'నేను ట్రాఫిక్ మిత్ర' కార్యక్రమాన్ని వినూత్నంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ అన్నారు. గురువారం కర్నూలు ట్రాఫిక్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మీడియాతో మాట్లాడారు. జిల్లా ప్రజలను, ఆటో డ్రైవర్లను, పౌరులను పోలీసు సేవలలో భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజలు, యువత కూడా సహకారం అందించాలన్నారు. అనంతరం 'నేను ట్రాఫిక్ మిత్ర' పోస్టర్ (గోడ పత్రిక) ను, డ్రోన్ కెమెరాను, సిసి కెమెరాలను, జిల్లా ఎస్‌పి ఆవిష్కరణ చేశారు. దాతలకు జిల్లా ఎస్‌పి జ్ఞాపికలు అందజేశారు. ఎస్‌పి మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ , రాంగ్ పార్కింగ్, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపుట, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వివిధ రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఏక్కడైనా కళ్ళముందు వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే ఫోటో లు గాని, విడియోలు గాని తీసి ప్రజలు, యువత, ఆటో డ్రైవర్లు ఎవరైనా గాని కర్నూలు పోలీసు వాట్సాప్ గవర్నెన్స్ సెల్ 7777877722 నెంబర్ కు ఫోటోలు లేదా వీడియోలు తీసి చేరవేయాలన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడినట్లు పంపించిన ఫోటోలు, విడియోలను కర్నూలు ట్రాఫిక్ పోలీసు విభాగం వారు , నిర్ధారణ చేసి కౌన్సిలింగ్ చేస్తారన్నారు. జరిమానాలు విధిస్తారన్నారు. ట్రాఫిక్ నియంత్రణ మనందరి భాధ్యత అన్నారు. వివరాలు అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు. ఆ విధంగా సమాచారం అందిస్తే 50 నుండి 60 శాతం క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. కర్నూలు టౌన్‌లో ఉన్న 25 వేల మంది ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించాలన్నారు. 'నేను ట్రాఫిక్ మిత్ర' పోలీసు వాట్సాప్ గవర్నెన్స్ సెల్ 7777877722 నెంబర్ గురించి ప్రజలకు , ప్రయాణికులకు తెలియజేయా లన్నారు. కర్నూలు డిప్యూటి ట్రాన్స్ పోర్టు కమిషనర్ శాంతకుమారి మాట్లాడుతూ...ప్రజలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా ఆటోలను ఆటోడ్రైవర్లు రోడ్డు మధ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవడానికి ఆపకుండా ఒక ప్రక్కకు వెళ్ళి ఆపాలన్నారు. ఎక్కడపడితే అక్కడే రోడ్డు మధ్యలో ఆపడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఇనురెన్స్ (భీమా) కలిగి ఉండాలన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ , ప్రతి వాహనానికి పొల్యూషన్ సర్టిఫికేట్ వ్యాలిడి ఉంటనే ఇన్సూరెన్సు క్లయిమ్ వర్తిస్తుందన్నారు. ఎస్‌పి ఆటో డ్రైవర్లకు ఖాకీ యూనిఫాంలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి కృష్ణమోహన్ , కర్నూలు డిఎస్‌పి బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, అబ్దుల్ గౌస్, నాగరాజారావు, శేషయ్య, ఆర్‌టిఓలు భరత్ చవాన్, ఎంవిఐ సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ పోలీసులు, స్కూల్ బస్సులు ఆటోల డ్రైవర్లు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక వార్షికోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగర బలిజ సంఘం అధ్వర్యంలో స్థానిక గౌరి గోపాల్ హాస్పిటల్ ఎదురుగా గల శ్రీకృష్ణదేవరాయ కాంశ్య విగ్రహం వద్ద గురువారం శ్రీకృష్ణదేవరాయల 516వ పట్టాభిషేక వార్షిక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయ జయహో అన్న నినాదాల నడుమ రాయల వారి విగ్రహానికి సంఘ పెద్దలు పత్తి ఓబులయ్య, శ్రీనివాసమూర్తి, ఆంజనేయులు, చలపతి, పవన్ కుమార్, ఈరన్న, శ్రీకాంత్, లక్ష్మినారాయణ, గజమాల వేసారు. హాజరైన సభ్యులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం సంఘం గౌరవాధ్యక్షులు పత్తి ఓబులయ్య దేశబాసలందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవరాయల వారి పద్యం వినిపించి ఆ మహనీయుని జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంలో చూపిస్తున్న నిర్లక్ష్యం పట్ల తన అసంతృప్తిని వ్యక్తపరిచారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రవికుమార్ మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులు, రాష్ట్రం మంత్రుల దృష్టికి తీసుకువెళ్ళినా శ్రీకృష్ణదేవరాయల జయంతి, పట్టాభిషేక మహోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అధికారికంగా నిర్వహించడంపై ఒక నిర్ణయానికి రాకపోవడం చాలా బాధాకరమన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , సాంస్కృతిక శాఖామాత్యులు కందుల దుర్గేష్ ఈ విషయంలో తక్షణమే స్పందించాలన్నారు. లేని యెడల ధర్నాలు, నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. సంఘం ప్రధాన సలహాదారులు డాక్టర్ సింగంశెట్టి సోమశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన బలిజలకు నామినేటెడ్ పోస్టుల కేటాయింపులో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి శైలేష్, కార్పొరేటర్ స్వామిరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పవన్ కుమార్, సంఘం సలహాదారులు విజయ భాస్కర్, కిరణ్మయి, ఉపాధ్యక్షులు ప్రకాశ్ బాబు, ప్రభాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, శోభన్ బాబు, శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, రవి, రాము, కార్తీక్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

నివాళ్లులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జిల్లా కేంద్ర గ్రంథాలయం కర్నూలులో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ కె.ప్రకాష్ పూలమాల తో రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి అలంకరించారు. మన భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్, అని వారు రాసిన గీతాంజలి కావ్యానికి నోబుల్ బహుమతి పొందిన తొలి ఆసియా వాసి అన్నారు. దేశ స్వాతంత్ర పాల్గొన్నారని పాల్గొన్నారని కొయాడారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, ఆపీసు సిబ్బంది పాఠకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రలు వాడాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా వాడాలని సంసార చికిత్స నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘుఅన్నారు. గురువారం ఓర్వకల్లు మండల పరిధిలోని ఉయ్యాలాడ గ్రామంలో సంచార చికిత్స కార్యక్రమంలో భాగంగా జాతీయ నులుపురుగుల దినోత్సవ పోస్టర్ ఆయన ఆవిష్కరించారు. నులిపురుగుల మాత్రలను విద్యార్థులందరికీ తప్పనిసరిగా అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భువన తేజ సామాజిక ఆరోగ్య అధికారి మహేశ్వారమ్మ, ఆశా కార్యకర్తలు ప్రాజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు. **వెల్దుర్తి** : వెల్దుర్తి మండల కేంద్రంలోని మల్లేపల్లి గ్రామంలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి రఘు ఆకస్మికంగా తనకి చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 12 నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు. నులిపురుగుల నివారణ మాత్రలు ఇవ్వడం వలన విద్యార్థులకు రక్తహీనత తొలగించవచ్చున్నారు. విద్యార్థులు మరుగుదొడ్లు ఉపయోగించిన తర్వాత చేతులు శుభ్రపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీవాణి, ఉపాధ్యాయులు రవి కిరణ్ ,సామాజిక ఆరోగ్య అధికారి గంగావతి, ఆరోగ్య కార్యకర్త సుబ్బలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- కోడుమూరు రూరల్

కోడుమూరు మండలంలో నూతన ఎంఆర్‌పిఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోడుమూరు మండల పరిధిలోని వరప్ప కాంప్లెక్స్ పాత స్టేట్ బ్యాంకులో. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు ఆంధ్రయ్య మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సుభాష్, ఎంఎస్‌పి నాయకులు కప్పట్రాళ్ల లక్ష్మన్న, కె.రాజు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. కోడుమూరు మండల అధ్యక్షులుగా మరోసారి కాసపోగు నాగేష్‌ను ఎన్నుకున్నారు. ఎంఎస్‌పి నాయకులుగా గోరంట్ల పి. వెంకటరాముడును కూడా ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు ఆంధ్రయ్య మాదిగ, సుభాష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. నూతన కమిటీలో నూతన సభ్యులు సపోగు మోషన్న బొమ్మసాని సందేశ్, ముడుమలకుర్తి గిరి, కిష్టాపురం లాలు గోరంట్ల అయ్యన్న ముడుమలగుర్తి రత్నం రాముడు తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు తమ ఎంపికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

మళ్లీ పొంగిన మురుగు కాలువలు

ప్రజాశక్తి-ఆదోని

ఆదోనిలో డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మంగళవారం కురిసిన భారీ వర్షం కారణంగా మురుగు కాలువలు పొంగిపొర్లి బోయగేరి, వడ్డే గేరి, మర్కంట్ ఖైట్ రైతు బజార్, బొబ్బులమ్మ వీధి, రాయనగర్, మున్సిపల్ మెయిన్ రోడ్డు, లేబర్ కాలనీ లోతట్టు ప్రాంతాలలో ఇళ్లలో నీరు చేరి నిత్యవసర సరుకులు తడిసి జనం ఇబ్బంది పడ్డారు. దుకాణాలలోకి నీరు చేరి సామాగ్రి తడిసి రూ.లక్షలది నష్టపోయామని వ్యాపారులు వాపోయారు. ఉపటి నుండి తేరుకోక ముందే గురువారం సాయంత్రం వర్షం కురవడంతో మళ్లీ మురుగు కాలువలు పొంగిపొర్లి రోడ్లు జలమయ్యాయి. కొన్ని ఇళ్లల్లోకి నీరు చేరి ఇబ్బందులు పడ్డారు.

పరిష్కారం కానీ మురుగు కాలువ సమస్య : ఆదోని పట్టణంలో ప్రధానంగా ఆవదది వంక, మండగిరి వంకలు మురుగుతో ప్రవహిస్తున్నాయి. ప్రతి ఏడాది మురుగు కాలువల్లో పూడిక తొలగింపు కోసం లక్షలది రూపాయలు ఖర్చు చేస్తూనే ఉన్నారు. కబర్లు వద్ద చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల నీరు పారెందుకు అవకాశం లేక పొంగిపొర్లి సమీప ఇళ్లల్లోకి రావడం పరిపాటిగా మారింది. శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి, కమిషనర్ కృష్ణ తెలుపుతున్నా సమస్య పరిష్కారం కాని విధంగా మారింది. రెండు కాలువల్లో పూడిక తొలగింపు మళ్లీ కంపలు తీయడం చెత్తాచెదారం తొలగింపు

ఇళ్ల మధ్య నదిని తలపిస్తూ పొంగిపొర్లుతున్న డ్రైయినేజీ నీరు

వంటి కార్యక్రమాలు ముమ్మరం చేశాం. సుమారు 17 లక్షలతో పనులు జరుగుతున్నాయి ఇళ్లల్లోకి పాత బట్టలు చెత్తాచెదారాన్ని కాలువల్లో వేయడం వల్లనే సమస్య ఉత్పన్నమవుతుందని కమిషనర్ కృష్ణ తెలిపారు. గురువారం పట్టణంలోని లేబర్ కాలనీ, రాయ నగర్ ప్రాంతాలలో మురుగు కాలువల వెడల్పు పనులను పరిశీలించామన్నారు. రోడ్డు ఇరువైపుల మురుగు కాలువలు మూసి వేయడం వల్ల నీళ్లు రోడ్డుపై పారి పల్లపు ప్రాంతాలలో నిలిచి ఉంటున్నాయి. ఇల్లు నిర్మించుకుంటున్న యజమానులు డ్రైనేజీపై కూడా బండలు కప్పి ఆన్యాక్రాంతానికి పాల్పడుతున్నారు. దీనివల్ల అక్కడక్కడ చెత్తాచెదారం అడ్డపడి నీళ్లు వెళ్లేందుకు అవకాశం లేని పరిస్థితి. ఆదోనిలో డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లన్నీ జలమయం కావడం మురుగులోనే ఉండడం జరుగుతుందని శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

పెరిస్థితిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్పన్, కమిషనర్

పశువుల స్వైర విహారం అరికట్టాలి

బాధితులకు పరిహారం ఇవ్వాలి -ఆలూరులో సిపిఎం నిరసన

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు మండల కేంద్రంలో నిత్యం స్వైరవిహారం చేస్తూ ప్రజల ప్రాణాలను తీస్తున్న పశువుల నుండి రక్షణ కల్పించాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కెపి.నారాయణస్వామి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్లో గంటపాటు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఆలూరు గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గోవిందు దాస్ కుమారుడు పద్మనాభదాసు వీధి పశువు ఎద్దు పొడిచి దుర్మరణం చెందాడని అన్నారు. గతంలో అనేకసార్లు బస్టాండ్ సెంటర్లో చెక్‌పోస్టు ఏరియాలో ఆలూరు మెయిన్ రోడ్లలో ఇప్పటికే ఆరుగురికి పైగానే వీధి పశువులు పొడవడం వల్ల తీవ్ర గాయాలయి కొంతమంది అనారోగ్యానికి గురయ్యారన్నారు. ఈ విషయాన్ని సిపిఎం తరుపున అనేకసార్లు గ్రామపంచాయతీ అధికారులకు, పోలీస్ డిపార్ట్మెంట్ కు విన్నవించినా ఏమాత్రం స్పందన లేకపోవడం విచారకరమని అన్నారు. గ్రామంలో కొంతమంది ఎట్టిగా తమ పశువులను వదిలి ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్నారన్నారు. ఆటువంటి వారిపై పోలీసు కేసులు నమోదు చేసి ప్రాణాలు పోయిన వారికి, గాయాలు తగిలిన వారికి నష్టపరిహారం చెల్లించే

సిపిఎం ఆధ్వర్యంలో ఆలూరులో నిరసన

విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మరోక ప్రాణాలు పోకుండా గ్రామంలో ఎట్టిగా తిరిగే వీధి పశువులను గుర్తించి వాటిని గోశాలకు తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. సిపిఎం ఆలూరు ప్రాంతీయ కమిటీ నాయకులు మైనా, కృష్ణ, ఈరన్న, నాగరాజు, వీరేష్, షేషన్ బీ, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

భద్రత ఏర్పాట్లపై ఎస్‌పి ఆరా

ప్రజాశక్తి-మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో జరుగుతున్న రాఘవేంద్రుని సప్త రాత్రోత్సవాలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న భద్రత ఏర్పాట్లపై జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఎమ్మిగనూరు డిఎస్‌పి భార్గవి తో కలిసి ఆరా తీశారు. గురువారం శ్రీ మఠం పరిసర ప్రాంతాలు, తుంగభద్ర నదీతీరంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. తుంగభద్ర నదీతీరంలో నది ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో భక్తులు, చిన్నపిల్లలు, ప్రజలు తుంగ భద్ర నదిలోకి వెళ్లకుండా బారీ కేడ్లు ఏర్పాటు చేసి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈనెల 8నుండి 14 వరకు స్వామి వారి ఆరాధన మహోత్సవాలకు శ్రీ మఠం సిబ్బంది 24 గంటలు జాగ్రత్తగా బందోబస్తు నిర్వహించాలన్నారు. భద్రత ఏర్పాట్లను, ట్రాఫిక్ పార్కింగ్ ప్రదేశాలు, క్యూలైన్లు, వివిఐపి ప్రోటోకాల్ గురించి జిల్లా ఎస్‌పికి సిఐ రామంజులు, ఎస్ఐ శివాంజల్ వివరించారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజోమూర్తి, శ్రీ మఠం ఎఏఓ మాధవ శెట్టి ఉన్నారు.

స్థానిక అధికారులతో భద్రత వివరాలు తెలుసుకుంటున్న ఎస్‌పి విక్రాంత్ పాటిల్

చేనేత ఉత్పత్తుల విక్రయానికి మార్కెట్ అవసరం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చేనేత కార్మికులు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్కెట్లను ఏర్పాటు చేయాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ వేదికగా జాతీయ చేనేత దినోత్సవాన్ని వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బుట్టా రేణుక, సీనియర్ నాయకులు బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతులలు మాట్లాడారు. బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన హైహెచ్ఎల్ అనే మొబైల్ యాప్‌ను లాంచ్ చేసినట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా విక్రయించుకోవచ్చునని, మార్కెట్ అవకాశాలను పొందేందుకు ఒక

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి బుట్టారేణుక

శక్తివంతమైన డిజిటల్ వేదికగా సిద్ధమైంది. ఆధునిక మార్కెటింగ్ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన యాప్ చేనేత ఉత్పత్తుల వ్యాప్తిని విస్తరిస్తుందన్నారు. ప్రభుత్వం చేనేత ఉత్పత్తులను విక్రయానికి ప్రత్యేకించి మార్కెట్లను ఏర్పాటు చేయాలన్నారు. వంశపారంపర్యంగా సాగుతున్న ఈ వృత్తిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా మలచడం ద్వారా దాని సుస్థిరతను కాపాడవచ్చని సూచించారు. కార్యక్రమంలో టిడిపికి రాజీనామా చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ కొరికెట్టి మధుబాబు, చేనేత మల్లికకు పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ రఘు, రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగ అధ్యక్షులు వై. రుద్ర గౌడ్, ఎమ్మిగనూరు మండల పార్టీ అధ్యక్షులు బి.ఆర్. బసిరెడ్డి పాల్గొన్నారు.

పేదల కడుపు నింపడానికే అన్న క్యాంటీన్ : టిడిపి

ఆలూరులో అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-ఆలూరు

పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్ పెట్టామనిఎమ్మెల్సీ బిటి.నాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు పూల నాగరాజు, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి, మాజీ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మాజీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ తెలిపారు. గురువారం ఆలూరు సర్పంచ్ అరుణదేవి టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ ఆధ్వర్యంలో ఆలూరులోని లైబ్రరీ దగ్గరలో రూ.45లక్షల నిధులతో అన్న క్యాంటీన్ను నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర విడిపోయాక ముఖ్యమంత్రిగా గెలిచిన చంద్రబాబు ఆంధ్రరాష్ట్ర ప్రజల కడుపు నింపేందుకు అన్న (ఎన్‌టిఆర్)క్యాంటీన్ ను ఏర్పాటు

చేసి పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. గత ఐదేళ్లు వైసిపి ప్రభుత్వం టిడిపిపై కోపంతో పేద కడుపు కొట్టి అన్న క్యాంటీన్లు మూశారన్నారు. పేద ప్రజల కడుపు మంట రగిలి 11 స్థానాలకే పరిమితం చేశారన్నారు. ప్రజలు ఇచ్చిన ఒక్కచాన్స్ ఐదేళ్లలో ఉన్నారం ను ప్రభుత్వంలో ఆభివృద్ధి చేసింది లేదన్నారు. మరల టిడిపి ప్రభుత్వానికి అధికారం ఇవ్వగానే అన్న క్యాంటీన్లు తెరిచి పేద ప్రజలకు రూ.5 అన్నం పెడుతున్నారు. ఆలూరు లోని పేద ప్రజల కోరిక మేరకు అన్న క్యాంటీన్ త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు సి.నారాయణ రెడ్డి, మాజీ జడ్‌పిటిసిలు ఉచ్చీరప్ప, మీనాక్షి నాయుడు, ఎంపిపిలు రామచంద్ర నాయుడు, కృష్ణ యాదవ్, బిక్కిల్ వెంకటేష్, మండల కన్వీనర్లు విజయ్ భాస్కర్ గౌడ్, తిప్పయ్య, షేక్షవలి, సుధాకర్, పరమరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హరిత విప్లవ ఆద్యుడు స్వామినాథన్

ప్రజాశక్తి-ఆదోని రూరల్

హరిత విప్లవ పితామహుడు వంగడాల సృష్టికర్త, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ శత జయంతి సందర్భంగా ఆదోనిలో రైతు సంఘం ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. స్వామినాథన్ చిత్రపటానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.వెంకటేశులు, జిల్లా సిఐటియు సీనియర్ రామాంజనేయులు, పూలమాల వేసి నివాళులర్పించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.వెంకటేశులు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ అభివృద్ధికి రైతుల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. అధిక దిగుబడులు పెంచే విత్తనాలు తయారీలోనూ ఆయన పాత్ర చాలా కీలకమైంది అని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అనేకసార్లు సిఫారసులు చేశారన్నారు. అలాంటి మహా మేధావి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతుల రుణాలు మాఫీ చేయాలని రైతులకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని

స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న రైతు సంఘం నాయకులు.

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.లింగన్న, సిఐటియు పట్టణ అధ్యక్షులు బి.తిప్పన్న, రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, రైతు సంఘం మండల నాయకులు హనుమంత్ రెడ్డి, ఎలియా, శ్రీనివాసులు, హమాలి యూనియన్ నాయకులు దేవేంద్ర పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణాలివ్వాలి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ :

రోడ్డు సైడ్ చిన్న వ్యాపారస్తులందరికీ షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని, నామినల్ రెంట్ తో షాపులు నిర్మించి ఇవ్వాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి మారేళ్ల విజయ రామాంజనేయులు, సిఐటియు నగర అధ్యక్షులు డి అబ్దుల్ దేశాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు నగరంలోని పాతబస్టాండు గల గడియారం హాస్పిటల్ ఎదురుగా ఉన్న హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో జె.నరసింహులు అధ్యక్షతన రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. నాయకులు ఎం విజయ రామాంజనేయులు, అబ్దుల్ దేశాయ్ మాట్లాడుతూ చిన్న వ్యాపారస్తులందరూ ప్రచారం బాగా చేసి స్మార్ట్ మీటర్లను బిగించకుండా దాని వల్ల జరిగే నష్టాలను ప్రజలకు తెలపాల్సారు. సిఐటియు నగర నాయకులు ఎస్ఎండి షరీఫ్, రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తుల సంఘం నూతన నగర అధ్యక్షులు ఎస్ ఇక్బాల్ భాష మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర గౌరవ అధ్యక్షులుగా డి.అబ్దుల్ దేశాయ్, నగర అధ్యక్షులుగా ఇక్బాల్ బాషా, నగర ఉపాధ్యక్షులుగా కె.విజయ రాజు, బాషా, ఆధార్ భాష, ప్రభుదాస్ లను, నగర ప్రధాన కార్యదర్శిగా శివ ప్రసాద్ సహాయ కార్యదర్శులుగా షేక్షావలి సల్మాపురం, ఎక్ షేఖ్, రజనీకాంత్ రెడ్డి, బాబు, ఇంతి యాజ్‌తో పాటు మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

చేనేతలకు అండగా నిలిచిన కూటమికి కృతజ్ఞతలు

- చేనేత జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లేష్

ప్రజాశక్తి - నందవరం

చేనేతలకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి చేనేత జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో నాగలదిన్నె గ్రామంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడారు. తమ వర్గానికి 100 యూనిట్లు విద్యుత్తును ప్రభుత్వం కొనసాగించింది. దాన్ని 200 యూనిట్లకు పెంచుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అంతే కాకుండా చేనేతలకు పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలు చేపడతామని చెప్పడం, చేనేతల 25 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. 2009లో సంభవించిన వరదలో గ్రామానికి చెందిన చేనేతలు పూర్తిగా సర్వస్వం కోల్పోయారని ఆయన బాధను వ్యక్త పరిచారు. మాకు ఆశ్రయాన్ని కల్పించడానికి ప్రభుత్వం 365 ప్లాట్లను మంజూరు చేశారని, కొద్ది మందికి మాత్రమే ఇళ్లను కట్టించడం జరిగింది.మిగిలిన వాళ్లు ఇల్లు లేక అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.25 వేలు చేయూత, ఇళ్ల నిర్మాణాలు త్వరగా చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు రవి, కొండన్న, సిద్ధ, సంతోష్, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

వర్షం కోసమని ...నీటి బిందెలతో బోనాలు సమర్పించుకుంటున్న మహిళలు

వరుణుడు కరుణించాలని ...!

ప్రజాశక్తి-ఆస్పరి

వరుణదేవుడు కరుణించాలని రైతులు, గ్రామస్తులు శ్రీగాయత్రి దేవికి ప్రత్యేక పూజలు చేసి గాయత్రీ నామస్మరణం చేస్తూ 118 బిందెలతో జలాభిషేకం చేశారు. గురువారం శంకరబండ గ్రామ సమీపాన రామతీర్థం కొండల్లో వెలిసిన శ్రీ గాయత్రి దేవి ఆలయంలో అమ్మవారికి గంగ పూజ, కలశ స్థాపన 24 గంటల పాటు గాయత్రీ దేవి మంత్రం జపం హోమాన్ని ప్రారంభించారు. ఆలయ నిర్వాహకులు భూపాల్ మోహన్ మాట్లాడుతూ ప్రతి ఏడాది వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా గ్రామస్తులు భక్తులు సహకారంతో ఆలయంలో విశేష పూజలు, మంత్ర జపజాన,హోమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం శంకర బండ గ్రామంలోని మహిళలు, యువకులు లింగమయ్య గుడి నుంచి మేళతాళాలతో పెద్ద ఎత్తున నీటి బిందెలతో తరలివచ్చి అమ్మవారికి సమర్పించుకున్నారు. ఇలా చేస్తే వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని వారి నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా వినాయక చవితి జరుపుకోండి : డిఎస్‌పి

ఉదయాన్నే గణేశ నిమ్మజ్జనం మొదలు పెట్టాలి

ప్రజాశక్తి-ఆదోని

వినాయక చవితి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డిఎస్‌పి హేమలత పేర్కొన్నారు. గురువారం స్థానిక టూ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. డిఎస్‌పి హేమలత మాట్లాడుతూ ఈ నెల 27న వినాయక చవితి పండుగను అత్యంత ప్రశాంతతతో జరుపుకోవాలని సూచించారు. కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల దగ్గర పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండపాల దగ్గర విద్యుత్ సౌకర్యం కల్పించాలని, అక్కడ బారికేడ్లు ఏర్పాటు చేయాలని, అక్కడికి వచ్చే మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవాలని సూచించారు. 5 రోజులు పాటు పూజలందుకున్న గణనాథుడును 31న ఆదివారం నిమజ్జనానికి ఉదయం 10 గంటలకు కలశం తీసుకెళ్లాలని సూచించారు. ఆలస్యంగా నిమజ్జనానికి తీసుకెళ్లాద్దని అన్నారు. ఆదేరోజు రాత్రి 10 గంటల లోగా పట్టణంలోని అన్ని వినాయక మండపాలు నిమజ్జనం అయ్యేవిధంగా చూసుకోవాల్సిన బాధ్యత వినాయక కమిటి సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీరామ్, రాజశేఖర్‌రెడ్డి, రామలింగయ్య, నల్లప్ప, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు విట్టరమేష్, దేవిశెట్టి ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, ఎగ్గటి ప్రతాప్, ఉపేంద్ర, మారుతి రావు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి హేమలత

సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం

- ఏపీ చేనేత కార్మిక సంఘం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదని ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి బి. కలప్ప పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతిపిత గాంధీ, క్రికెట్‌నులు చేనేత పితామహుడు సోమప్పల చిత్ర పటాలకి గురువారం ఆయన చేనేత నూలు దండలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. కలప్ప, అధ్యక్ష, ఉపాధ్యక్షులు కామార్తి లక్ష్మన్న, కోనే కృష్ణలు మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 77ఏళ్లు అవుతున్న చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. నేటికీ చేనేత కార్మికులు చేతినిండా పని లేక కుటుంబాలను పోషించుకునేందుకు ఇతర పనులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. బిజెపి ప్రభుత్వం వికసిత భారత్ పేరుతో చేనేత కార్మికులను సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. ఎస్‌హెచ్‌జిని పథకం కింద వీరిలో 50ఏళ్ల పైబడిన వారికి పింఛన్లు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిసారి చేనేతల ఓట్లతో గద్దెనెక్కి తర్వాత చేనేత కార్మికుల సంక్షేమం గురించి అసెంబ్లీలో, పార్లమెంట్లో చర్చ జరపడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు నేతన్న నేస్తం కింద రూ. 36వేలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చాక విస్మరించిందన్నారు. కార్యక్రమంలో చేనేత మండల, పట్టణ నాయకులు కె. వెంకటేశులు, తిమ్మప్ప, రామచంద్ర, సిద్ధ రామప్ప, దూద్‌పేరా శీను, రాజు, ఎల్లప్ప, సిఐటియు మండల కార్యదర్శి బి. రాముడు, పట్టణ నాయకులు పి. రాజు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో చేనేత కార్మిక సంఘం నిరసన ప్రదర్శన

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

కోడుమూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఐరావతి సంఘాల చేనేత కార్మికుల ఆధ్వర్యంలో 11 వ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాత బస్టాండ్ నుంచి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. చేనేత జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్న అధ్యక్షతన చేనేత రాష్ట్ర అధ్యక్షులు కె. రాజు, బి.మాధవ స్వామి, చేనేత కార్మికులు మహాత్మా గాంధీ కి చిట్టమాల పూలదండలు వేసి నివాళి అర్పించారు. చేనేత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో అధిక సంఖ్యలో రైతులు, చేనేత కార్మికులు వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. దేశంలో రైతులు, చేనేత కార్మికులు రెండు కళ్లు లాంటి వారన్నారు. చేనేత కార్మికులు తయారుచేసిన వీరలు అమ్ముడు పోక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పించి వారిని పలు విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మీద ఉందన్నారు. ప్రతి ప్రభుత్వ ఆఫీసులలో చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తూ చేనేత వస్త్రాలు అమ్ముడుపోయి చేనేత కార్మికులకు కాస్త ఉపశమనం కలగనుంచుతుందన్నారు. నేతన్న నేస్తం ద్వారా రూ.36000 వేల ఇచ్చి అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇచ్చి, ఇల్లు నిర్మించాలన్నారు. పూలికత్తలేకుండా బ్యాంకు రుణాలు రూ.ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. అర్హులైన వారికి చేనేత పింఛన్లు ఇవ్వాలన్నారు. చేనేత దినోత్సవం పురస్కరించుకొని వృద్ధ చేనేత కార్మికులకు మస్తాన్ వలి, బుగుడే తిప్పన్నను సన్మానించారు. వ్యవసాయ సంఘం నాయకులు గఫ్ఫూర్‌భాషా, బి రాజు శేషు యాదవ్, చేనేత జిల్లా కమిటీ నాయకులు జిపి వీరన్న, ఎస్ గంగాధర్, రమేష్, బి శేఖర్, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

- కోడుమూరులో ఏపీ చేనేత కార్మిక సంఘం ప్రదర్శన

IN THE COURT OF THE CIVIL JUDGE
(SENIOR DIVISION) ADONI.
I. P. No 4/2025.

Between:
బండి జబీర్ బాషా ...PETITIONER
// VS //
రంజిత్ కుమార్ మరియు ఇతరులు. ...RESPONDENTS

Notice to Respondents No.1 To 10

To:
1. కె.రంజిత్ కుమార్ S/o రాఘవేంద్ర, హిందూ, వయస్సు సుమారు 40 సంవత్సరాలు, వ్యాపారం, పత్తికొండ నివాసి, కర్నూలు జిల్లా, సెల్ నెం. 9966699054.(R1)
2. మాల సూరి @ మాల సురేష్ S/o మాల నాగన్న హిందూ, వయస్సు సుమారు 38 సంవత్సరాలు, వ్యాపారి, హెూసూర్ పోస్టు, పత్తికొండ, కర్నూలు జిల్లా, సెల్ నెం. 6281777340.(R2)
3. ఆనంద్ S/o తెలియదు, హిందువు, సుమారు 36 సంవత్సరాలు, హమాలీ, డోర్ నెం.20వ వార్డు S.V.సుబ్బారెడ్డి కాలనీ పత్తికొండ, కర్నూలు జిల్లా, సెల్ నెం. 9701310135.(R3)
4.నరసింహులు S/o తెలియదు, హిందువు, వయస్సు సుమారు 34 సంవత్సరాలు, వ్యాపారం, డోర్ నెం.20వ వార్డు S.V. సుబ్బారెడ్డి కాలనీ, పత్తికొండ, కర్నూలు జిల్లా, సెల్ నెం.9959510152. (R4)
5. మంగలి సీతారాముడు S/o తెలియదు, హిందువు, సుమారు 32 సంవత్సరాలు, హమాలీ, పత్తికొండ నివాసి, కర్నూలు జిల్లా, సెల్: 7032610921.9 (R5)
6. మంగలి ప్రకాష్ S/o హిందువు, తెలియదు, వయస్సు సుమారు 30 సంవత్సరాలు, వ్యాపారం, పత్తికొండ నివాసి, కర్నూలు జిల్లా, సెల్ నెం. 7032610921.(R6)
7.శ్రీమతి అనసూయమ్మ W/o. తెలియదు, హిందువు, వయస్సు సుమారు 30 సంవత్సరాలు వయస్సు, వ్యాపారం, డోర్ నెం.20వ వార్డు S.V.సుబ్బారెడ్డి కాలనీ పత్తికొండ, కర్నూలు జిల్లా నివాసి. (R7)
8.ఉలికుర్తి మస్తాన్సప్ప S/o. తెలియదు హిందువు, వయస్సు 30 సంవత్సరాలు, వ్యాపారం, సమీపంలోని ఆయ్యప్ప కాంప్లెక్స్ దగ్గర, పత్తికొండ, కర్నూలు జిల్లా. (R8)
9. మాల సుంకులమ్మ D/o మాల నాగన్న, హిందూ, వయస్సు సుమారు 28 సంవత్సరాలు, హెూసూరు గ్రామ నివాసి, పత్తికొండ మండలం, కర్నూలు జిల్లా. (R9)
10. మాల నాగన్న, S/o తెలియదు, హిందూ, వయస్సు సుమారు 55 సంవత్సరాలు, హెూసూరు గ్రామ నివాసి, పత్తికొండ మండలం, కర్నూలు జిల్లా. (R10)

యూచన్నండికి తెలియచేయునది ఏమనగా పైన తెలిపిన రెస్పాండెంట్ అయిన R1 TO R10 మీద గౌరవనీయులైన మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆదోని లో పిటిషనర్ కాన్సెంట్ మరియు ఇన్సాల్వెంట్ పిటిషను వల్ల జరిగిన నష్టంతో (IP PETITION) దివాలాదారునిగా దాఖలు చేశారు. కావున కోర్టువారి ఆర్డర్ మేరకు రెస్పాండెంట్ R1 TO R10 అయిన మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నా మీరు తేది : 29-08-2025వ ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు హాజరై మీకున్న అభ్యంతరం ఏదైన తెలియజేయవచ్చును. లేని ఎడల పై కోర్టు వారు కేసును పిటిషనర్ పరంగా తీర్మానం చేయుదురు.

//కోర్టు వారి ఆర్డర్ మేరకు //
వాయిదా తేది : 29-08-2025

ఇట్లు,
పిటిషనర్ తరుపు న్యాయవాదులు
S.B. SURAJAN NABI, M.B.A, LL.B
P.HUSSAINSANI, JOURNALISIM, LL.M.
ADVOCATES, ADONI / PATTIKONDA.
CELL: 9490221433 / 9346807746

ఆశ వర్కర్లను అవమానిస్తే సహించేది లేదు

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

ప్రభుత్వ ఏరియా ప్రాంతీయ హాస్పిటల్‌లో ఆశ వర్కర్లను అవమానిస్తే సహించం అని సిఐటియు డివిజన్ కార్యదర్శి రాముడు పేర్కొన్నారు. గురువారం ఎపిఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో హాస్పిటల్స్ సూపరిన్‌టెన్‌డెంట్ సుధాకి వినతి పత్రం ఇచ్చిన ఆశ వర్కర్లు వైద్య రంగంలో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న ఆశ వర్కర్లను తోటి సిబ్బంది అవమానించడం సరైంది కాదని నిరసన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లు పడుతున్న ఇబ్బందులు గురించి అవమానాలు గురించి వినతి పత్రం ఇచ్చారు. సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ రాత్రనక పగలనకా క్షేత్రస్థాయిలో గ్రామీణ స్థాయిలో డెలివరీ కేసులు పరీక్షలు, రక్తపరీక్షలు, ఆపరేషన్ కేసులు కండిషన్ బాగాలేని కేసులు 104,108 సచివాలయ తదితర సేవలు చేస్తున్న ఆశవర్కర్స్‌ను పై స్థాయి సిబ్బంది మీరు నామమాత్రంగా ఉండాలి లోపలికి రాకూడదు పేషెంట్లు దగ్గర ఉండరాదు ఇంకా అనేక షరతులు పెట్టి హాస్పిటల్ బయట ఉండాలని అవమానకరంగా మాట్లాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రాజేశ్వరి, విశాలాక్షి, రాధా, నాగవేణి, జ్యోతి, నరసమ్మ, శారద, మంజుల, మహేశ్వరమ్మ తదితరులు సి ఐటియు పి.రాజు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-వెల్దుర్తి

తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యమని ఐ సి డి ఎస్ పి డి విజయ అన్నారు. గురువారం వెల్దుర్తి లో ప్రాజెక్ట్ సిడిపిఓ లుక్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమం మహిళ శిశు సంక్షేమ శాఖ పీడీ విజయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వెల్దుర్తి మండల టిడిపి నాయకులు మాజీ ఎంపిపి ఎల్ఇ జ్ఞానేశ్వర్ గౌడ్, టి. బలరాంగౌడ్, పుల్లగుమ్మి వెంకటేశ్వర రెడ్డి అతిథులుగా హాజరయ్యారు. మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలు గురించి వివరించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ శాఖలో వివిధ పథకాల్లో మిషన్ వాశ్యాలి మిషన్ శక్తి ఎలా నమోదు చేయాలో మహిళలకు వివరించారు. టిడిపి నాయకులు ఎల్ఇ జ్ఞానేశ్వర్ గౌడ్ , టి బలరాం గౌడ్ మాట్లాడారు. మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాలతో పాటు అన్ని సేవలు వినియోగించుకోవాలని గర్భవతులకు బాలింతలకు తెలిపారు. సిడిపిఒకు తల్లులకు,గర్భవతులకు వారి అభిప్రాయాలు స్వీకరిస్తూ మాట్లాడించారు. తదుపరి(వెల్ బేబీ) మంచి ఆరోగ్యవంతమైన బిడ్డలకు పూర్తిస్థాయిలో వెయ్యిరోజులు సంరక్షణ ప్రాధాన్యత కొనసాగించి తల్లులకు బెస్ట్ మదర్‌గా గుర్తించి బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ప్రాజెక్టు సూపర్‌వైజర్ పద్మావతి, సునీత, శ్రీదేవి, సుగుణమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ సుజాత వెల్దుర్తి మండలం క్రిష్ణగిరి మండలం అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, ఎంఎస్‌కె, ఎఎన్ఎం, ఆశా వర్కర్స్, గర్భవతులు, బాలింతలు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలు మార్గదర్శకులు కండి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

నగరంలో పారిశ్రామికవేత్తలు పేద ప్రజల అభ్యున్నతికి సహకారం అందించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. గురువారం కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏపిఐఐసి కార్యాలయం వద్ద పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం రూపొందించిన పి4 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుపరిచేందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని కోరారు. అన్ని రంగాల్లో ముందున్న సంపన్నులు పి4 కార్యక్రమంలో మార్గదర్శకులుగా నమోదు చేసుకుని, వెనుకబడిన కుటుంబాలకు చేయూత నివ్వాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, నోడల్ అధికారులు వాజిద్, మన్సూర్, సుహైల్, రాజు తదితరులు పాల్గొన్నారు

కెవిఆర్‌లో చేనేత దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో హోమ్ సైన్స్ విభాగం , చరిత్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం చేనేత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డాక్టర్ కె.వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లస్టర్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు విచ్చేసి హ్యాండ్లూమ్ వస్త్రాల ప్రాధాన్యతను స్వదేశీ వస్త్రాల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిపారు. హోమ్ సైన్స్ విద్యార్థినిలు హ్యాండ్లూమ్ ఫ్యాషన్ షోకు సంబంధించిన పోస్టర్ ప్రజెంటేషన్ చేసినారు. సాంప్రదాయ చేనేత వస్త్రాలపై జాతీయ స్థాయి క్విజ్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినారు. విజేతలైన విద్యార్థినీలకు బహుమతి ప్రదానం చేశారు. హోమ్ సైన్స్ విభాగ అధ్యక్షురాలు డాక్టర్ ఆర్తిచక్ర, చరిత్ర విభాగం అధ్యక్షురాలు డాక్టర్ రాధా రమణి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

దళిత చర్మకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

వత్తిదారుల సంఘం నాయకులు

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

ఎండనక, వాననక, దుమ్ముధూళీని సైతం లెక్కచేయకుండా రోడ్లమీద చెప్పులు కుట్టుకుంటూ చాలీచాలని జీవితాలను గడుపుతున్న దళిత చర్మకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చర్మకారుల వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమాల అంథోని కర్నూలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. గురువారం పట్టణానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు దళిత చర్మకారులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వారు కలెక్టర్‌తో మాట్లాడుతూ పట్టణంలో మూతబడిన లెదర్ సొసైటీని తెరిపించి చర్మకారులకు పని కల్పించాలని, వయసుతో నిమిత్తం లేకుండా చర్మకారులకు రూ. 8వేల పింఛన్ మంజూరు చేయాలని, ఆరోగ్య భీమా సౌకర్యంతో పాటు రెండు సెంట్లు ఉచిత నివేషణ స్థలం మంజూరు పక్కా గృహాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా రుణాలు మంజూరు చేయాలని, ఫుట్పాత్ పై చర్మకారులకు మున్సిపల్ అధికారుల నుండి పోలీస్ శాఖ వారి నుండి మానసిక వేధింపులను నిలువరించేలా జిల్లా కలెక్టర్ ద్వారా లైసెన్సును మంజూరు చేయించాలని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ చర్మకారుల సమస్యలకు సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చర్మకారుల వృత్తిదారుల సంఘం నాయకులు గుంటేప్ప, మెకానిక్ రాజు, భాస్కర్, రాయప్ప, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, సీతారామిరెడ్డి

రంగరాయ రెసిడెన్సీ ప్రారంభం

- హాజరైన రాంపురం రెడ్డి సోదరులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ రంగ రాయర రెసిడెన్సిని రాంపురం రెడ్డి సోదరులు ప్రారంభించారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా కొందరు వైసిపి శ్రేణులు భాగస్వామ్యంతో భక్తులకు వసతి సౌకర్యార్థం అత్యాధునిక పరిజ్ఞానంతో 8 మంది కలిసి భాగస్వామ్యంతో రంగరాయర రెసిడెన్షి పేరుతో భవనాన్ని నిర్మించారు. వారి ఆహ్వానం మేరకు రాంపురం రెడ్డి సోదరులు టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు వై సీతారామిరెడ్డి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, మండల అధ్యక్షులు భీమిరెడ్డి ఇంచార్జీ విశ్వనాథ్ రెడ్డి దశరథ రెడ్డి కూడా హాజరై పూజలు నిర్వహించారు.

ప్రయివేటు పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి-మంత్రాలయం

విద్యార్థి సంఘాల నాయకులు ప్రియివేటు పాఠశాలల యజమానులు అక్రమ ఆర్థిక దోపిడి చేస్తున్నారని చేసిని ఫిర్యాదు మేరకు డిప్యూటీ డిఇఒ వెంకట్రామిరెడ్డి పాఠశాలలను తనిఖీ చేశారు. గురువారం స్థానిక స్లేట్ స్కూల్, జీనియస్ గ్లోబల్ స్కూళ్లను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలల నిర్వహణ ఉండాలని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడినట్లు రుజువైతే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. అంతకు ముందు ఎంఆర్‌సి భవనంలో ప్రయివేటు పాఠశాలల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో సిసి చంద్రశేఖర్, ఎంఇఒలు మొయినుద్దీన్, రాఘన్న ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు ఖాసిం ఎస్.రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి

ప్రజాశక్తి - చిప్పగిరి

మండల కేంద్రమైన చిప్పగిరిలో గ్రంథాలయం కార్యాలయంలో గురువారం రవీందర్ నాథ్ ఠాగూర్ వర్ధంతిని గ్రంథాలయ అధికారి అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్, అని వారు రాసిన గీతాంజలి కావ్యానికి నోబుల్ బహుమతి పొందినటు వంటి మొట్టమొదటి ఆసియా వాసి అన్నారు. విద్యార్థులందరూ కూడా రవీంద్రనాథ్ ఠాగూర్ యొక్క విశిష్టతను ఆయన రచించిన కావ్యాలను తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవనకొండలో........

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ గ్రంథాలయంలో లైబ్రేరియన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జ్ఞాన సుధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులతో జాతీయగీతం రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అంగనవాడీ టీచర్ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.